ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

'రిపబ్లిక్ డే'కు ముస్తాబైన పరేడ్ మైదానం

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీవో కే మహేశ్వర్, తహసీల్దార్లు

కలెక్టరేట్, జనవరి 25: జిల్లా కేంద్రంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో వేడుకలు నిర్వహించనుండగా కలెక్టర్ పమేలా సత్పతి ఏర్పాట్లను పరిశీలించారు. ఉదయం 9గంటలకు కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ జెండా ఆవిష్కరించనున్నారు. 9.10 గంటల వరకు పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు. 9.25 గంటల వరకు జిల్లా ప్రగతిపై సందేశం ఇచ్చి, 9.30 గంటల వరకు స్వాతంత్రోద్యమకారులను సన్మానించనున్నారు. 10 గంటల వరకు పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి, 10.30 గంటల వరకు వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి ప్రశంసాపత్రాలు, మెమొంటోలు ప్రదానం చేయనున్నారు. 10.45గంటలకు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించనున్నట్లు కలెక్టరేట్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. కాగా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డీసీపీ రాజు, ఆర్డీవో మహేశ్వర్, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ స్వరూపరాణి, డీఈవో జనార్దన్‌రావు, డీడబ్ల్యూవో సరస్వతి, తహసీల్దార్లు ఉన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

- కలెక్టర్ పమేలా సత్పతి

కొత్త ఓటరుకు ఎపిక్‌కార్డు అందజేస్తున్న కలెక్టర్

కలెక్టరేట్, జనవరి 25: ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు వజ్రాయుధమని, అందరూ వినియోగించుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ఓటు నైతిక విలువలతో కూడినదని, దానిని ప్రలోభాలకు, స్వలాభాలకు వినియోగించుకోకూడదన్నారు. జిల్లాలో అర్హులంతా ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా స్వీప్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల కోసం హోం ఓటింగ్ విధానాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 10,64,129 మంది ఓటర్లు ఉండగా, అందులో మొదటిసారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడంలో జిల్లా రెండో స్థానంలో నిలిచిందన్నారు. వందశాతం ట్రాన్స్‌జెండర్ల ఓటింగ్ జిల్లాలో జరిగిందని స్పష్టం చేశారు. కొత్తగా నమోదు చేసుకున్న యువ ఓటర్లకు ఎపిక్‌కార్డులను కలెక్టర్ అందజేశారు. అలాగే, తమ ఓటు హక్కు వినియోగించుకుని అందరికీ ఆదర్శంగా నిలిచిన సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులను సన్మానించారు. ఎన్నికల్లో ఉత్తమ సేవలందించిన తహసీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం అదనపు కలెక్టర్ ఓటు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, డీఆర్‌వో పవన్‌కుమార్, ఏసీపీ నరేందర్, డీడబ్ల్యూవో సరస్వతి, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ స్వరూపా రాణి, కలెక్టరేట్ ఏవో గడ్డం సుధాకర్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

హుజూరాబాద్‌టౌన్/హుజూరాబాద్ రూరల్/వీణవంక/ఇల్లందకుంట/ముకరంపుర/చొప్పదండి/కమాన్‌చౌరస్తా, జనవరి 25: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజూరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆర్డీవో రాజు, తహసీల్దార్ కార్యాలయం వద్ద, పోస్టాఫీస్‌లో సబ్ డివిజన్ పోస్ట్‌మాస్టర్ మహేందర్, బుడగజంగాలకాలనీలో 48వ బూత్ లెవల్ ఆఫీసర్ జ్యోతిరాణి, ఇందిరానగర్‌లో బీఎల్‌వో సౌజన్య యువతీ యువకులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పోస్టల్ ఏఎస్పీ మోహన్, సీపీసీ సూపర్‌వైజర్ అమర్‌నాథ్, నాయాబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు సతీశ్, రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. హుజూరాబాద్ మండలం చెల్పూర్‌లో జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కుపై అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేందర్‌గౌడ్, పీహెచ్‌సీ వైద్యాధికారి మధూకర్, ఎస్ఐ రాజు గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్ ఉన్నారు. వీణవంకలోని బస్టాండ్ ఆవరణలో తహసీల్దార్ తిరుమల్‌రావు ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. అనంతరం సీనియర్ సిటీజన్లను సన్మానించారు. కార్యక్రమంలో డీటీ నిజామొద్దీన్, ఎస్ఐ వంశీకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఇల్లందకుంటలో తహసీల్దార్ రాణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ డిప్యూటీ తహసీల్దార్ వరలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌రావు, ఆర్ఏ రవి ఉన్నారు. హుజూరాబాద్‌లో నవ యువ ఓటర్ల సమ్మేళనం జరుగగా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో గురువారం ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ విద్యుత్ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో విజయేందర్ రెడ్డి, అరవింద్ రాజేంద్రప్రసాద్, పీవో చంద్రయ్య, లావణ్య, స్వప్న, మునీందర్, శ్రీహరి పాల్గొన్నారు. చొప్పదండి మండలం రేవెల్లి ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం ఆనందం, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుమార్ ఆధ్వర్యంలో, కరీంనగర్‌లోని ఎస్సారార్, మహిళా, వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలల్లో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సారార్‌లో వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య, డాక్టర్ ప్రమోద్‌కుమార్, స్టాఫ్ సెక్రటరీ శ్రీనివాస్, అకాడమిక్ కోఆర్డినేటర్ మహేశ్, మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ లావణ్య, శకుంతల, సుజాత, అరుణ, వివేకానంద కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు.

అమ్మా.. దళితబంధు వచ్చిందా?

- మహిళ కూలీలను ఆప్యాయంగా పలుకరించిన కౌశిక్‌రెడ్డి

వీణవంక ఎస్సీ కాలనీలో కూలీ పనులకు వెళ్తున్న దళిత మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక, జనవరి 25: 'అమ్మా అందరికీ దళిత బంధు వచ్చిందా..?' అని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కూలీ పనులకు ట్రాక్టర్‌లో వెళ్తున్న మండల కేంద్రంలోని దళిత మహిళలను ఆపి పలుకరించారు. రెండో విడుత రాలేదని వారు సమాధానం ఇచ్చారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే విడుదల చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ నుంచి వాగు వరకు రైతులు సీసీ రోడ్డు కావాలని అడుగగా గురువారం వెళ్లి స్థలాన్ని పరిశీలించారు. వీణవంకకు చెందిన రెడ్డిమల్ల నాగమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె కుమారుడు రాజుతో పాటు సర్సింగాపూర్‌లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రజాప్రతినిధులతో కలిసి పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో సింగిల్ విండో మాజీ చైర్మన్ గంగాడి తిరుపతిరెడ్డి, సర్పంచ్ నీల కుమారస్వామి, ఉపసర్పంచ్ భానుచందర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి మహేశ్, నాయకులు రాధాకృష్ణ, వోరం రవి, మధు, క్రాంతి, ప్రభాకర్, సురేశ్, రాజేందర్, కుమార్ ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభకు పలువురి పరామర్శ

బొడిగ శోభను పరామర్శిస్తున్న మాజీ ఎంపీ సతీమణి మాధవి

సైదాపూర్, జనవరి 25: చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ భర్త గాలన్న ఇటీవల మృతిచెందగా ఆమెను, కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ సతీమణి మాధవి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు పరామర్శించారు. వెంకటేశ్వర్లపల్లిలో గాలన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారివెంట సర్పంచ్ బొడిగ పద్మజ, మాజీ సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

శివారు డివిజన్ల అభివృద్ధికి ప్రాధాన్యం

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, జనవరి 25: కరీంనగర్‌లోని శివారు డివిజన్లకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. తీగలగుట్టపల్లిలో రూ.40 లక్షలతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలో నాలుగేళ్లలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి సుందరంగా తీర్చిదిద్దామన్నారు. శివారు డివిజన్లలో కొత్తగా వెలుస్తున్న కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కాశెట్టి లావణ్య-శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, బల్దియా అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చొప్పదండి, జనవరి 25: కొలిమికుంటకు చెందిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ సత్తు మల్లేశం తండ్రి నర్సయ్య గురువారం మృతి చెందారు. కాగా, నర్సయ్య మృతదేహంపై మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పూలమాల ఉంచి, నివాళులర్పించారు. మల్లేశంతో పాటు కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం చొప్పదండికి చెందిన యువకుడు మందవిన్ను మృతి చెందగా, బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, అంజయ్య, నర్సయ్య, కృష్ణ, మల్లేశం, నరేశ్ రావణ్, కోటేశ్ ఉన్నారు.

ధర్మనిధి సాహిత్య పురస్కారానికి 'దాస్యం' ఎంపిక

దాస్యం సేనాధిపతి

కమాన్‌చౌరస్తా, జనవరి 25: తెలంగాణ సాహిత్య పరిషత్ ధర్మనిధి సాహిత్య పురస్కారానికి జిల్లాకు చెందిన కవి, విమర్శకుడు దాస్యం సేనాధిపతి ఎంపికైనట్లు పరిషత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, డాక్టర్ జే చెన్నయ్య పేర్కొన్నారు. దేవులపల్లి రామానుజారావు కళామందిరంలో ఈ నెల 30న సాయంత్రం పురస్కార ప్రదానం ఉంటుందని తెలిపారు. దాస్యం సేనాధిపతికి నంది శ్రీనివాస్, కొత్త అనిల్ కుమార్, డాక్టర్ గండ్ర లక్ష్మణ్‌రావు, డాక్టర్ నలిమెల భాస్కర్, డాక్టర్ కలువకుంట రామకృష్ణ, స్తంభంకాడి గంగాధర్, కేఎస్ అనంతాచార్య, మాడిశెట్టి గోపాల్, అన్నవరం దేవేందర్, గాజుల రవీందర్, అన్నాడి గజేందర్ రెడ్డి, వైరాగ్యం ప్రభాకర్, సంకెపల్లి నాగేంద్రశర్మ, దొమ్మాటి శంకరప్రసాద్, గంగుల శ్రీకర్, నటులు ఆర్ సదానందం, కొత్తకొండ సత్యనారాయణ తదితరులు అభినందనలు తెలిపారు.

దుర్గాభవానీ అమ్మవారికి పల్లకీ, ఊయల సేవ

కరీంనగర్‌రూరల్, జనవరి 25: కరీంనగర్ రూరల్ మండలం నగునూర్‌లోని దుర్గాభవానీ ఆలయంలో గురువారం దుర్గాభవానీ అమ్మవారికి వేదపండితుడు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకుడు పవనకృష్ణ పల్లకీ, ఊయల సేవ, సహస్ర దీపారాధన పూజలు నిర్వహించారు. పూజల్లో ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

అందుబాటులోకి బాడీ ఫ్రీజర్

చొప్పదండి(రామడుగు), జనవరి 25: రామడుగు మండలం వెలిచాల గ్రామ పంచాయతీ కార్యాలయానికి సర్పంచ్ వీర్ల సరోజన-ప్రభాకర్ రావు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు బాడీ ఫ్రీజర్‌ను సొంత ఖర్చుతో సమకూర్చారు. బాడీ ఫ్రీజర్ కావాల్సిన వారు సెల్ నంబరు 7989379210లో సంప్రదించాలని సర్పంచ్ సూచించారు.

బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం

మానకొండూర్, జనవరి 25: మండల కేంద్రంలోని బేడబుడిగ జంగాల కాలనీలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీవో సబిత, ఏసీడీపీవో అరవింద, ఎంపీడీవో రాజేశ్వర్‌రావు, ఏఎస్ఐ భాస్కరాచారి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

గన్నేరువరం, జనవరి 25: పారువెల్ల గ్రామానికి చెందిన ఎలుక నర్సయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా, అతనితో కలిసి గాలిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 2001-2002 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న స్నేహితులు గురువారం నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించి, రూ. 36,000 నగదు అందజేశారు.



బస్సు నడుపుతున్న ఎంవీఐ నాగలక్ష్మి

స్టీరింగ్ పట్టి.. ఫిట్‌నెస్ చూసి

తిమ్మాపూర్, జనవరి 25: తిమ్మాపూర్‌లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి గురువారం ఆర్టీసీకి చెందిన రెండు నూతన టెక్నాలజీ బస్సులను ఫిట్‌నెస్ కోసం తీసుకువచ్చారు. కాగా, ఎంవీఐ నాగలక్ష్మి బస్సు నడిపి అక్కడున్న వారిని ఆశ్చర్యపరిచారు. కొత్త టెక్నాలజీ కావడంతో ఫిట్‌నెస్ చూడడానికి పెద్ద వాహనాలైనా నడిపే రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇస్తానని ఎంవీఐ నాగలక్ష్మి తెలిపారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

ఇల్లందకుంట జనవరి 25: వరి పంట సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని కేవీకే శాస్త్రవేత్త విజయ్ సూచించారు. గురువారం లక్ష్మాజీపల్లిలో రైతులు సాగు చేసిన పొలాలను సందర్శించారు. వరిలో వచ్చే వివిధ రకాల తెగుళ్లను పరిశీలించారు. ఇక్కడ ఏతావో సంపత్ ఉన్నారు.

3న 'చలో ఢిల్లీ'

హుజూరాబాద్‌టౌన్, జనవరి 25: మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం-2020ను ఉపసంహరించుకోవాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు రత్నం రమేశ్ పిలుపునిచ్చారు. గురువారం హుజూరాబాద్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఇసుక ట్రాక్టర్ల అడ్డగింత

కరీంనగర్‌రూరల్, జనవరి 25: కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి వాగులో నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను గురువారం గ్రామస్తులు అడ్డుకున్నారు. మానేరు వాగులోకి వెళ్లకుండా ఏర్పాటు చేసిన గేట్‌కు తాళం వేశారు. ట్రాక్టర్ల రాకపోకలతో వస్తున్న దుమ్ముతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డుపై నీళ్లు చల్లాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. కాగా, అధికారులు వచ్చి దుమ్ము రాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Dasari Vasantha, W/o: Venkatesh, Age: 32 years, Occ: House hold, R/o: H.No. 3-62, Ghanapur village V-Saidapur mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Venkapalle village the survey number 129/1/2, a Vacant place total to an extent of 186.34 Square yards its equivalent to an extent of 155.78 Square meters, within the boundaries
North: Road
South: Road
East: Open place of Kotha Ashok Reddy & Others
West: Road
Is situated at Venkepalle village V-Saidapur mandal Karimnagar dist.
Date: 25-01-2024

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు

ఏబీవీపీ నాయకుల నిరసన

కమాన్‌చౌరస్తా, జనవరి 25: ఏబీవీపీ శాతవాహన యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో జీవో నంబర్ 55 రద్దు చేసి ఉద్యాన యూనివర్సిటీ స్థలాన్ని కాపాడాలని, ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీపై పోలీసుల వైఖరిని ఖండిస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంఘం లా స్టూడెంట్స్ ఫోరం కో-కన్వీనర్ నక్క ప్రమోద్ కుమార్, నాయకులు అంజన్న, వెంకటేశ్, బాలరాజు, రమేశ్, పావని పాల్గొన్నారు.

'విజయవంతం చేయాలి'

తెలంగాణచౌక్, జనవరి 25: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన భవనంలో ఈనెల 29న నిర్వహించే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గజ్జెల లక్ష్మణ్ పిలుపునిచ్చారు. నగరంలోని సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు కుమారస్వామి, రాజబాబు, రమేశ్ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ పరీక్షలు

- ఒకటి నుంచి ప్రాక్టికల్స్

కమాన్‌చౌరస్తా, జనవరి 25: జిల్లాలో ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్, 28 నుంచి ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ ఆధ్వర్యంలో ఇంటర్ పరీక్షలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి ఒకటి నుంచి 15వ తేదీ వరకు ప్రాక్టికల్స్ ఉంటాయని వివరించారు. ఫిబ్రవరి 16న ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లిష్, 17న 2023-24 విద్యార్థులకు, బ్యాక్‌లాగ్ ఉన్న విద్యార్థులకు ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్, 19న ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష ఉంటుందని వివరించారు. 28 నుంచి ఇంటర్ ప్రథమ, 29 నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఉంటాయని వివరించారు. సమావేశంలో ప్రిన్సిపాళ్లు ఆంజనేయ రావు, మధుమోహన్ రావు ఉన్నారు.

చిన్నారిని ఎత్తుకున్న కలెక్టర్ పమేలా సత్పతి

అభివృద్ధిలో కరీంనగర్ అగ్రస్థానం

కలెక్టరేట్, జనవరి 25: ప్రజలకు వసతుల కల్పన, అభివృద్ధిలో కరీంనగర్ జిల్లా అగ్రస్థానంలో ఉందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. నగరంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం కేంద్ర ప్రభుత్వ మిలటరీ ఇంజినీరింగ్ సర్వీస్ శిక్షణార్థుల జిల్లా సందర్శన ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న జిల్లాలో శిక్షణ తీసుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లాలో అనేక వనరులు ఉన్నాయని, విద్య, వైద్యం, వ్యవసాయ రంగంలో ముందంజలో ఉన్నట్లు పేర్కొన్నారు. శిక్షణార్థులు మాట్లాడుతూ, జిల్లాలోని నాగులమల్యాల, రుక్మాపూర్, వెలిచాల, మధురానగర్, అన్నారం గ్రామాల్లో పర్యటించినట్లు వెల్లడించారు. ఆయా గ్రామాల్లో విద్య, వైద్యం, వ్యవసాయరంగాల్లో విశేషమైన మార్పులు వచ్చినట్లు గమనించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, జడ్పీ సీఈవో పవన్‌కుమార్, ఆర్‌టీఎం శ్రీనివాస్, వివిధ రాష్ట్రాలకు చెందిన 32 మంది శిక్షణార్థులు పాల్గొన్నారు.

చట్టబద్ధమైన దత్తతతోనే చింత ఉండదు

కలెక్టరేట్, జనవరి 25: పిల్లలు లేని దంపతులు చట్టబద్ధంగా చిన్నారులను దత్తత తీసుకుంటే చింత లేకుండా ఉంటుందని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తమిళనాడులోని చెన్నైకి చెందిన దంపతులకు శిశుగృహలో గల నాలుగు నెలల చిన్నారిని అధికారులు దత్తత ఇచ్చారు. గురువారం తన చాంబర్‌లో కలెక్టర్ చిన్నారితో పాటు దత్తత పత్రాలను అందజేశారు. అనంతరం చిన్నారిని ఎత్తుకుని, జోలపాట పాడారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో ఎం సరస్వతి, డీసీపీవో శాంత, శిశుగృహ మేనేజర్ తేజస్విని, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి/గంగాధర, జనవరి 25: గ్రామాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఆర్నకొండలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని గురువారం ఆయన పంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం కొలిమికుంటకు చెందిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ సత్తు మల్లేశం తండ్రి నర్సయ్య మృతి చెందగా వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ దామెర విద్యాసాగర్ రెడ్డి, ఎంపీటీసీ గొల్ల సునంద-గట్టయ్య, ఉపసర్పంచ్ మొగిలి సమ్మయ్య, వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి-చందు, మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు ముద్దం తిరుపతి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస-గంగయ్య గౌడ్ పాల్గొన్నారు. కాగా గంగాధర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కరీంనగర్‌లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఇక్కడ సంఘం చైర్మన్ దూలం బాలాగౌడ్, వైస్ చైర్మన్ వేముల భాస్కర్, డైరెక్టర్ బెజ్జంకి కళ్యాన్, నాయకుడు పుల్కం గంగన్న, తదితరులున్నారు.

రెండు రోజుల్లో నీటి విడుదల

గంగాధర, జనవరి 25: చొప్పదండి నియోజకవర్గంలోని రైతుల ఆందోళన చెందవద్దని, రెండు రోజుల్లో నారాయణపూర్ రిజర్వాయర్‌కు ఎల్లంపల్లి నీటిని విడుదల చేసి పంటలు ఎండిపోకుండా చూస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ధర్మారం మండలం నందిమేడారం వద్ద చేపడుతున్న మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. మరమ్మతులు పూర్తి చేసి రెండు రోజుల్లో నీటిని విడుదల చేస్తామని ఎమ్మెల్యేకు ఈఎన్సీ వెంకటేశ్వర్లు వివరించారు. ఎమ్మెల్యే వెంట చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ-భూమారెడ్డి, గంగాధర జడ్పీటీసీ పుల్కం అనురాధ-నర్సయ్య, కాంగ్రెస్ చొప్పదండి మండలాధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, నాయకులు, తదితరులు ఉన్నారు.

రాజీవ్ గృహకల్ప భూనిర్వాసితుల ఆందోళన

కలెక్టరేట్, జనవరి 25: ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ, భూదళారీగా కొనసాగుతున్న ఆర్ శ్రీనివాస్ బారి నుంచి తమను రక్షించి, భూహక్కులు కల్పించాలని గురువారం కలెక్టరేట్ ఎదుట చింతకుంట గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. రాజీవ్ గృహకల్ప కోసం తమ భూములను ప్రభుత్వానికి అప్పగించగా, తమకు వేరే ప్రాంతంలో వ్యవసాయ భూమి కేటాయించినట్లు తెలిపారు. దానిపై హక్కులు రాకుండా తప్పుడు ఫిర్యాదులు చేస్తున్న శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. సుమారు 50 మందికి పైగా రాజీవ్ గృహకల్ప భూనిర్వాసితులు అరగంటకు పైగా నిరసన చేపట్టగా, పోలీసులు వచ